Office Of The Advisor (communications)
Govt. Of Andhra Pradesh

**Press Release**

# ఈనెలలో ఇంకా జీతాలు రాని ఉద్యోగులకు 24 గంటల్లోగా చెల్లింపు

## ఆర్థికశాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

## సమగ్ర ఆర్థిక చెల్లింపుల వ్యవస్థ అమలులో ఇబ్బందులు తొలగించాలన్న సీఎం

## ఉద్యోగస్తుల హాజరుకు బయోమెట్రిక్‌తో అనుసంధానం లేకున్నా ఇబ్బందిలేదన్న చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 26 : సమగ్ర ఆర్థిక చెల్లింపుల వ్యవస్థ (Comprehensive Financial Management System.. CFMS) అమలులో వస్తున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగ కార్యదర్శితో ఆర్థిక శాఖ అధికారులు మాట్లాడాలని, ఏవైనా సమస్యలుంటే తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఒక సమావేశం నిర్వహించి ఈ దిశగా పనిచేయాలన్నారు.

ఈనెల ఇంకా జీతాలు అందని ఉద్యోగుల జీతాలను 24 గంటలలో వారి ఖాతాలలో జమచేయాలని ఆర్థిక శాఖ కార్యదర్శి రవిచంద్రను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉద్యోగస్తుల హాజరుకు బయోమెట్రిక్‌తో అనుసంధానం లేకపోయినా ఇబ్బంది లేదని సీఎం స్పష్టం చేశారు. దీని ఆధారంగా ఎవరికీ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు కింది స్థాయి వరకు స్పష్టం చేయాలని ఆర్థిక శాఖ అధికారులను, సాధారణ పరిపాలన శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. జారీచేసి ఉండి చెల్లింపులు జరపకుండా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి (C.M.R.F) చెక్కులపై తక్షణం చెల్లింపు చేసేలా ఆర్థిక శాఖ బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.